# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 01 జనవరి 2025


## కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి

### 2025లోనైనా ప్రగతి చిగురించేనా..

**రాజంపేట అర్బన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

కోటి ఆశలతో నేడు కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం. గత స్మృతులను నెమరువేసుకుంటూ కొత్త సంవత్సరంలో ఆశలు, ఆకాంక్షలు, ప్రగతి పరుగులు పెట్టాలని ప్రజలు భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కడంతో ప్రజలు చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందనే ఆశతోనే వారికి పట్టం కట్టారు. ఊహించని సీట్లు వచ్చాయి. ఇప్పటివరకు సాగునీటి రంగానికి సంబంధించి చంద్రబాబు విధాన ప్రకటన చేయలేదు. ప్రగతి పరుగులు పెడుతుందని కొండంత ఆశతో ప్రజలు ఉన్నారు. ఒకవైపు బద్వేలులో బీజేపి, రైల్వేకోడూరులో జనసేన పార్టీ అభ్యర్థులు గెలుపొందిన నేపథ్యంలో పవన్‌కళ్యాణ్, బీజేపి నేతలు ఆ రెండు నియోజకవర్గాల వైపు దృష్టి సారించి పరిశ్రమలకు అవకాశం కల్పిస్తారన్న భావణ ప్రజల్లో ఉంది. ఇంకా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగపరిచేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నా ఉమ్మడి కడప జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటివరకు ఒక్క అడుగు కూడ పడలేదు. కూటమి ప్రభుత్వంపై ఆశతో ఉన్న ప్రజల ఆకాంక్షలు కొత్త ప్రభుత్వం తీరుస్తుందో లేదో వేచి చూడిల్సి ఉంది. ఏదిఏమైనా కొత్త సంవత్సరంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలను కూటమి ప్రభుత్వం ఏ మేరకు నెరవేరుస్తుందో వేచి చూడాల్సిందే.




# సైన్స్‌తోనే అభివృద్ధి సాధ్యం

ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి, రాయచోటిలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.






**రాయచోటి డిసెంబర్ 31 ప్రభాతవార్త**

వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత శక్తి వెలుగులోకి వస్తుందని, విద్యార్థులు చిన్ననాటి నుండే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటలోని డైట్ నందు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ప్రాజెక్టుల విశేషాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ చిన్ననాటి నుండే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. వినూత్న ఆలోచనలతో సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎదగాలన్నారు. గురువుల పైనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని, విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్ తోనే అది సాధ్యమవుతుందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా విద్యార్థులు పరిశీలించటం అలవాటు చేసుకోవాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చుని, భావి శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చున్నారు. విద్య అంటే కేవలం మార్కుల సాధనే కాదని, జ్ఞానం, నూతన పరిశోధనల పట్ల జిజ్ఞాస పెంచుకోవటమన్నారు. ఏ పి జె అబ్దుల్ కలాం, సర్ సి వి రామన్, కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ తదితర మహోన్నత వ్యక్తులును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు స్వేచ్ఛగా ఆలోచించే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మార్గదర్శనం చేయాలని సూచించారు. ప్రాజెక్టుల ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6 ప్రాజెక్టులకు మంత్రి తన చేతుల మీదుగా మెమొంటోలను సర్టిఫికెట్లను అందజేశారు . అనంతరం సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మండలానికి 3 చొప్పున 30 మండలాల నుండి మూడు విభాగాలలో 90 ప్రాజెక్టులు వచ్చాయన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. వీటిలో, వ్యక్తిగత విభాగంలో, ఏపీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ సంజీవపురం, ఓబులవారిపల్లి, ఎం మహేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామసముద్రం విద్యార్థి కే గీతేశ్వర్ గ్రూపు విభాగంలో, ఏపీ ఎమ్మెస్, కలకడ విద్యార్థులు మహమ్మద్ సుహేల్, ఎస్ఎండి రెహాన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలిచర్ల , పెద్దమండెం మండలం విద్యార్థులు విశ్వ వర్ధన్ రెడ్డి, సంతోష్ కుమార్ రెడ్డి,ఉపాధ్యాయ విభాగంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ ఉపాధ్యాయుడు, ఏ శివ నారాయణ గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంబేపల్లి ఉపాధ్యాయుడు మార్ల ఓబుల్ రెడ్డి లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో సుబ్రహ్మణ్యం, ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు, తెలుగుదేశం నాయకులు రవీంద్రారెడ్డి, స్కౌట్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి , డిసిఇబి సెక్రటరీ నాగ మునిరెడ్డి, అప్కాస్ట్ అకాడమిక్ కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## ఉర్లగడ్డ పోడులో అభివృద్ధి పనులు

**రైల్వే కోడూరు డిసెంబర్ 31 ప్రభాత వార్త:**



రైల్వే కోడూరు మండలంలోని ఉర్లగడ్డ పోడు గ్రామపంచాయతీలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టినట్లు గ్రామస్తులు రఘు వైస్ సర్పంచి రాజా, ఓబుల్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో రోడ్లు అత్యంత ఘోరంగా ఉండటంతో ఈ విషయాన్ని వైసిపి ఎమ్మెల్యే తమకు మార్గదర్శి కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో గ్రామంలో పూర్తిస్థాయిలో రోడ్లను వేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో కొరముట్ల శ్రీనివాసులు సహకారం మరుపు రానిదని వారు పేర్కొన్నారు.

## రామచంద్రయ్యను పరామర్శించిన మంత్రి



**రాజంపేట అర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్యను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నర్సయ్యలు మంగళవారం పరామర్శించారు. రామచంద్రయ్య తనయుడు విష్ణు స్వరూప్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. సి ఆర్ సి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పట్టపగలే మహిళ మెడలో చైన్ లాక్కెళ్లిన దుండగులు

**బద్వేలు, డిసెంబరు 31, ప్రభాతవార్త :**

పట్టణంలోని నారాయణ పాఠశాల సమీపంలోని కోటిరెడ్డినగర్‌లో నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో బంగారు చైన్‌ను స్కూటీపై వచ్చిన ఓ దుండగుడు లాక్కెళ్లాడు. ఈ నేపథ్యంలో సదరు మహిళ కేకలు వేయడంతో అక్కడి స్థానికులు దుండగుడి వెంటపడ్డారు. ఈ మేరకు పోలీసులకు స్థానికులు సమాచారం ఇవ్వడంతో వారు సదరు చైన్ స్నాచర్‌ను పట్టుకునేందుకు పరిసర ప్రాంతాలలో దుండగుడి పట్టుకునేందుకు వెతుకులాట ప్రారంభించారు. పట్టపగలే దొంగతనం జరగడంతో మహిళలు భయపడుతున్నారు. మొదటిసారి ఇలాంటి సంఘటన జరగడంపై ఆందోళనచెందుతున్నారు. మహిళలు బయటకు రావాలంటేనే ఈ సంఘటనతో భయపడే పరిస్థితి ఏర్పడుతోంది. పోలీసులు కూడా నిఘాను పెంచకపోతే సమస్యలు ఉత్పన్నమయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. సంఘటన జరిగినప్పటినుంచి పోలీసులు వేట మొదలు పెట్టినా ఆచూకి తెలియడంలేదు. ఇది తెలిసిన వారిపనా? లేక కొత్తవ్యక్తులు చేశారా అనేదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



అధికారులు రెవిన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి మండలంలోని బొర్రెడ్డిగారిపల్లెలో మంగళవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని దీంతో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి మండలంలో వీఆర్ఓ నుంచి తహసిల్దార్ వరకు గ్రామాలలో పర్యటించి భూసమస్యలను పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## గోకులాల నిర్మాణాల తనిఖీ



**పీలేరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

మండలంలో పలు పంచాయతీలలో నిర్మిస్తున్న గోకులంలో షెడ్డు నిర్మాణాలను డ్వామా పిడి వెంకటరత్నం తనిఖీలు నిర్వహించినట్లు ఏపీవో చెన్నకేశవులు తెలిపారు. మండలంలో మంజూరైన 60 గోకులములను వెంటనే నిర్మించాలని సూచించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం మండలంలోని దొడ్డిపల్లి పంచాయతీ గోపాలపురం, దేవలపల్లి పంచాయతీలో దేవలపల్లి, నందు గంగాపురం పంచాయతీలో కత్తి వారి పల్లి లో నిర్మిస్తున్న గోకులం నిర్మాణాలను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు ఈనెల 10వ తేదీలోగా గోకులాల నిర్మాణాలను పూర్తిచేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల సచివాలయం సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో మెగా జాబ్ మేళా

**పులివెందుల, డిసెంబరు 31, ప్రభాతవార్త :**

పులివెందులలోని, జిల్లాలోని చుట్ట పక్కల ప్రాంతాల్లోని యువతి యువకులకు జనవరి 5 వ తేదిన పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం నందు గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మొట్ట మొదటి సారిగా సీడ్యాప్, స్కిల్ ఏపీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతోంది యువతి యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టబద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలు తెదేపా ఐదు సంవత్సరాల పాలనలో 20 లక్షల ఉద్యోగాలు యువతి యువకులకు అందించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీ మేరకే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఆధ్వర్యంలోనే జాబ్ మేళా లను నిర్వహించడం జరుగుతున్నది అని అందులో భాగంగానే జనవరి ఐదవ తేదీన ప్రఖ్యాతి గాంచిన టెక్ మహీంద్రా, ఇన్నోవో, ఐసీసీఐ బ్యాంకు, ఎల్ఐసి, లూకాస్, జెప్టో వంటి పేరుగాంచిన 26 కంపెనీలు పల్గొననున్నాయి అన్నారు. కావున ప్రతి ఒక్క నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇది కేవలం మొదటి విడతనే అని వచ్చే ఐదేళ్లలో మరిన్ని జాబ్ మేళా లు నిర్వహించ బడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మైసురా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ చిన్నారులకి వీల్ చైర్స్ పంపిణీ

**వేంపల్లి, డిసెంబరు 31, ప్రభాతవార్త :**

వేంపల్లి భవిత కేంద్రంలోని దివ్యాంగ చిన్నారులకి వీల్ చైర్స్ పంపిణీ చేసారు. ఎంఈఓ 1 జాఫర్ సాదిక్, షేక్ నజీమ్ అహ్మద్, కడప రూరల్ డెవలప్మెంట్ ఫర్ యూత్ వెల్ఫేర్ సమితి, ఎన్జీవో, డాక్టర్ భాషాలు హాజరయారు. ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులు అవసరమైన ఉపకరణములన్నీ కూడా ఎప్పటికప్పుడు దాతల సహకారంతో భవిత కేంద్ర సిబ్బంది సమకూరుస్తున్నారని అన్నారు. వీరిలో ఎటువంటి లోపం లేకుండా తల్లిదండ్రులు చూసుకుంటున్నారని అన్నారు. విద్యార్థులకు అలవెన్సులు అందించారు. ఎన్జీవో నర్సింగ్ అహ్మద్ మాట్లాడుతూ చిన్నారులకు ఎటువంటి సహాయ సహకారాన్ని అయినా అందివ్వడానికి ముందుంటానని అన్నారు. డాక్టర్ భాషా మాట్లాడుతూ పిల్లలలో చక్కని అభివృద్ధి ఉందని అన్నారు. భవిత సిబ్బందిని సన్మానించారు. సిజివి సుజాత భర్త ఆకస్మికంగా మరణించటం వల్ల ఇద్దరు పిల్లలు ఉన్నందున సంఘమిత్ర ప్రెసిడెంట్ శ్రీ సిరాజుద్దీన్ హైదరాబాద్ వారి సహకారం తో కొంత మొత్తం 56,750 రూపాయలు సేకరించించి సిజివి సుజాత కి అందించారు. MPPS రాజీవ్ కాలనీ ప్రదానోపాధ్యారాలు ఉషారాణి భవిత చిన్నారులకు ఐడి కార్డ్స్ ను అందించారు. ద్వీప, షాహిన్ దంపతులు చిన్నారులకు అడ్వాన్స్ న్యూ ఇయర్ కేక్ నీ అందించారు. చిన్నారులకు తల్లిదండ్రులకు అతిథి భోజనం నజీం అహ్మద్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఐఈఆర్ టీ యశోద, సుజాత, సిజివి సుజాత, ఖాదర్, ఓబుల్‌రెడ్డి, తల్లితండ్రులు పాల్గొన్నారు.



## పోలీస్ పికెట్ ఏర్పాటు

**కె.వి పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త ః**



మండలంలోని తిమ్మాపురం పంచాయతీ వడ్డేపల్లిలో మంగళవారం పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు మండల ఎస్సై చిన్న రెడ్డప్ప తెలిపారు మంగళవారం ఉదయం పాత కక్షల కారణంగా ఇరువార్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఐదు మంది గాయపడి పీలేరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు పోలీసులు 34 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు .మళ్లీ గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 30 మంది పోలీసులతో గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తెలుగు గంగ రిజర్వాయర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



**దువ్వూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చల్లబసాయి పల్లె వద్ద గల తెలుగు గంగ రిజర్వాయర్‌ను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సోమవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా రిజర్వాయర్-1 నుండి రిజర్వాయర్-2కు వెళ్లే కాలువను కూడ పరిశీలించి అధికారులతో చర్చించారు. అలాగే రిజర్వాయర్-1కు ఉన్న గేట్లు సక్రమంగా ఉన్నాయా లేదా, అవి పనిచేస్తున్నాయా లేదా అనే విశయాలపై తెలుగు గంగ అధికారులతో చర్చించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఎకరాకు సాగు నీరు ఇచ్చేవిధంగా తెలుగుగంగ అధికారులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట తెలుగు గంగ ఈఈ కృష్ణారెడ్డి, డీఈ నాగిరెడ్డి, రామమోహన్ రావు, మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో 97శాతం పింఛన్లు పంపిణీ

**దువ్వూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాల పరిధిలో సోమవారం 97శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. మండలంలోని సచివాలయ సిబ్బంది ఉదయం 5గంటల నుండి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. 7262పింఛన్లకు గాను 7072పింఛన్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా 190మందికి పింఛన్లు పంపిణీ చేయవలసి ఉందని వీరికి జనవరి 2వ తేదిన పింఛన్లను అందజేస్తారన్నారు. దువ్వూరు మండలం పింఛన్ల పంపిణీలో జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నట్లు పేర్కొన్నారు.

## బీసీ మండల కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని కోరుతూ ధర్నా, ర్యాలీ




**పీలేరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త ః**

రాష్ట్ర బీసీ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల సారధ్యంలో బిసి మండల కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కోరుతూ పట్టణ పురవీధుల్లో మంగళవారం ర్యాలీ నిర్వహించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు .డి టి లు సుబ్రమణ్యం , విజయ్ కుమార్ రెడ్డిలకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ రాయల్ బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బీసీ ఆర్థిక సామాజిక స్థితిగతులను మెరుగుపరచడానికి అప్పటి జనతా ప్రభుత్వం శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 1979లో బిపి మండల నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది 1980 డిసెంబర్ 31వ తేదీ మండల కమిషన్ తన నివేదిక సమర్పించగా వి. పి. సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 1990లో కేంద్ర విద్యా సంస్థల్లో 27 రిజర్వేషన్ కల్పించారు దీన్ని 1993లో అమలు చేశారు మిగిలిన 39 సిఫారస్తులను ఇప్పటివరకు సుమారు 44 సంవత్సరాలు అవుతున్న అమలు నోచుకోలేదు బీసీ మండల్ కమిషన్ సిఫారస్తులను వెంటనే అమలు చేయాలని వారు కోరారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజా సంఘాల నాయకులు గుర్రం నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగ పలాలు బీసీలకు అందేంతవరకు మా సహకారం ఉంటుందని అంతవరకు ఏ పోరాటం కైనా సిద్ధమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చీకటిపల్లి రామాంజులు, నక్క వెంకటరమణ, మల్లేపల్లి రామచంద్రయ్య, రమేష్, రమణ, నారాయణ, జి.లోకోనాదం, రామకృష్ణ, రాజేష్, వి శివానందన్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వాన్ని అభినందిస్తున్న సామాన్య ప్రజలు

**సిద్ధవటం డిసెంబర్ 31 ప్రభాతవార్త ః**

ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని సామాన్య ప్రజలు అభినందిస్తున్నారని రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య తెలిపారు. రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి సుగవాసి సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు టీడీపీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలలో కొన్ని పథకాలు కొద్దిగా ఆలస్యమవుతున్నాయన్నారు. గత ప్రభుత్వ పాలనలో పూర్తిగా దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టుటకై అనునిత్యం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రమిస్తున్నారన్నారు. అయినప్పటికీ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి చెప్పిన ప్రతి సంక్షేమ పథకం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, పెద్దపల్లి డిజిటల్ అసిస్టెంట్ మృణాళిని, వీఆర్వో శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

**వేంపల్లి, డిసెంబరు 31, ప్రభాతవార్త :**



నవంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించిన ఏపీ స్టేట్ రాంకింగ్ చెస్ టోర్నమెంట్ లో వేంపల్లి శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు తలారి తను శ్రీ అండర్14 విభాగంలో, తలారి కౌశిక్ అండర్16 బాలుర విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ విజయాలు పాఠశాల గర్వకారణంగా నిలిచాయి. వీరి ప్రతిభను గుర్తిస్తూ, వారు 2025లో 13వ జాతీయ స్థాయి స్కూల్ రాంకింగ్ చెస్ టోర్నమెంట్ కు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారికి ప్రోత్సాహకర బహుమతులుగా నగదు బహుమతులు అందించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అభినందించారు. వారు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి గౌరవాన్ని అందుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## పచ్చని మొక్కలతో పలకరించుకుందాము

**పులివెందుల, డిసెంబరు 31, ప్రభాతవార్త :**



ప్లాస్టిక్ రహిత సమాజంగా రూపుదిద్దాలని, పచ్చని మొక్కలతో పలకరించుకుందామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఖీప్రాణం లేని బొకే కన్నా,ప్రాణం ఉన్న మొక్కే ముద్దని విలువైన వస్తువులు, కానుకలు, గిఫ్ట్ల ఇచ్చే బదులుగా పచ్చని మొక్కలతో శుభాకాంక్షలు తెలుపుకోవాలని అన్నారు. జె.వి.వి. ఆధ్వర్యంలో పి.సనావుల్లా, జాతీయ సమాచార కార్యదర్శి, జన విజ్ఞాన వేదిక.. రూపొందిన పచ్చదనంతో పలకరింపు...గ్రీట్ విత్ గ్రీన్ పోస్టర్ లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జె.వి.వి. తలపెట్టిన పచ్చదనంతో పలకరింపు, గ్రీట్ విత్ గ్రీన్ అనే కార్యక్రమం సమాజ హితమని , పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జె.వి.వి. జన విజ్ఞాన వేదిక నాయకులు.. యస్.యం.డి. యూనస్ , మహ్మద్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన అదుపుతప్పి యువకునికి గాయాలు

**కలకడ: డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

ద్విచక్ర వాహనం అధిపతి అప్పడంతో యువకునికి గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండల కేంద్రమైన కలకడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో కేవీ పల్లి మండలం తిమ్మాపురం పంచాయతీ బురుజు కాడవల్లికి చెందిన రెడ్డి భాషా తన సొంత పనుల మీద ద్విచక్ర వాహనంలో కలకడకు వచ్చి తిరిగి సొంత ఊరికి వెళుతుండగా చిత్తూరు కర్నూలు జాతీయ రహదారిపై తాను ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి క్రింద పడ్డట్టు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో రెడ్డి భాషకు చేతులకు ముఖానికి బలమైన రక్తకాలం కావడంతో చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించినట్లు పైలెట్ శ్రీనివాసులు తెలిపారు.

## వైభవంగా పాఠశాల వార్షికోత్సవం

**తొండూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త :**

తొండూరు ఉన్నత పాఠశాల 62 వ వార్షికోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం పాఠశాల వ్యవస్థాపకులు మఠం గంగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభావేదిక నుదాత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి. వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. సాయంత్రం పూర్వ ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రాంగణం కళకళలాడింది. పిమ్మట విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## ప్రభుత్వ భూములు కాపాడండి

**పీలేరు డిసెంబర్ 31 ప్రభాతవార్త ః**

పీలేరు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురి కాకుండా కాపాడాలని సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష, వార్డు సభ్యులు తహశీల్దార్ భీమేశ్వరావుకు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పలు సమస్యలను తహశీల్దారు దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఏపీఐఐసీ లేఅవుట్లలో ప్రజా ప్రయోజనాలు, సామాజిక అవసరాల కోసం కేటాయించిన భూములను పరిరక్షించాలన్నారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన భూములు గుర్తించి వాటిని భద్రత కల్పించాలని కోరారు. పంచాయతీ పరిధిలో ప్రజా మరుగుదొడ్లకు అనువైన స్థలం కేటాయించాలని కూడా కోరారు. ఈ రెవెన్యూ సదస్సులో మొత్తం 42 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సర్వేయర్ కిరణ్మయి, వీఆర్వో రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**సిద్ధవటం డిసెంబర్ 31 ప్రభాతవార్త ః**



సిద్ధవటం మండలం భాకరాపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అవ్వ తాతలకు ప్రతినెలా అందిస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంగళవారం టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కాడే రెడ్డయ్య నాయుడు గిరియం నరసింహులు నాయుడు ,శ్రీకాంత్ నాయుడు, భాస్కర్ నాయుడు గ్రామ పంచాయతీ సిబ్బంది సందీప్, నరేష్ కుమార్ రెడ్డి, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వాసవిక్లబ్ నూతన కమిటి ఎన్నిక

**బద్వేలు అర్బన్, డిసెంబరు 31, ప్రభాతవార్త :**

వాసవిక్లబ్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు వాసవిక్లబ్‌మాజీ అధ్యక్షులు కేవి.సుబ్బారావు, మేధాహల్ భార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వాసవిక్లబ్‌అధ్యక్షునిగా అనుమలశెట్టి సిద్దయ్య, సెక్రటరీగా కొలిశెట్టి సుబ్బారావు, ట్రెజరర్‌గా బైసాని సుమంత్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో అనేక ఇబ్బందులకు గురవుతున్న పేద ఆర్యవైశ్యులనుగుర్తించి దాతల సహకారంతో వారికి అవసరమైన సహాయ సహకారాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



**చిట్వేలి, డిసెంబర్ 31, ప్రభాత వార్త:**

ప్రజా సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. మంగళవారం కోడూరులో జరిగిన వికలాంగుల పరికరాల పంపిణీకి హాజరైన తాను చిట్వేలి మండల పరిధిలోని సిద్ధారెడ్డిపల్లి మహారాజపురం రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. ప్రజలు అందించిన ఫిర్యాదులను పరిశీలించారు. త్వరతగతిన పరిష్కరించాలని ఎమ్మార్వో మోహన్ కృష్ణకు సూచించారు. తదుపరి వెంకటరాజుపల్లి లో జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మించబడుతున్న సిమెంటు రోడ్లను, మినీ గోకులాలను పరిశీలించారు. ఎంపీడీవో మోహన్‌తో కలిసి మండల అభివృద్ధి పనులు,సమస్యలను చర్చించారు. సమన్వయంతో వేగవంతంగా విధులు నిర్వహించి ప్రజలకు మేలు చేకూర్చాలని అధికారులకు కలెక్టర్ చామకూరి శ్రీధర్ సూచించారు. ప్రత్యేక అధికారి గురుప్రసాద్, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కులగనన సక్రమంగా నిర్వహించండి



**పీలేరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త ః**

ఎస్సీ షెడ్యూల్ కులాల కుల గనన సక్రమంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ తెలిపారు ఈ మేరకు మంగళవారం సాయంత్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈఓఆర్డి లతీఫ్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ అములకై గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపకులు మహా జననేత మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటాలు చేస్తున్నారని దీంతో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈ ఏడాది ఆగస్టు ఒకటో తేదీన షెడ్యూల్ కులాలు వర్గీకరణ రాష్ట్రాలకు పరిమితం చేస్తూ రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఆదేశించడం జరిగింది. దీంతో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు చేయడానికి ఏక్ సభ కమిషన్ రాజు రంజన్ మిశ్రాను ఏర్పాటు చేసిందని అదేవిధంగా సచివాలయాల ద్వారా ఎస్సీ ల కులగలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించడం జరిగింది కానీ కొన్ని సచివాలయాల్లో సిబ్బంది షెడ్యూల్ కులాల లిస్టును నోటీసు బోర్డులకి పరిమితం చేసి పరిశీలనలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇకనైనా సచివాలయ సిబ్బంది ఎస్సీ గ్రామాలకు వెళ్లి సబ్ కాస్ట్ వైస్ పరిశీలన చేసి ఒకవేళ పేర్లు ఉండి కులము పేరు పొరపాటున ఎంట్రీ పడి ఉంటే కరెక్షన్ చేసి, మనసులు ఉండి పేర్లే లేకుంటే ఎంట్రీ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఎమ్ఆర్పిఎస్ యువ నాయకులు గండికోట రెడ్డి కుమార్, నరసింహ, రాము, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ల ఆవిష్కరన

**కె.వి పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త ః**



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 2025 సంవత్సరపు డైరీ మరియు క్యాలెండర్లను ఈరోజు మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓలు రెడ్డి భాష సుబ్రహ్మణ్యం రెడ్డి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని, ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు విద్యారంగ అభివృద్ధికి, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి కూడా యూటీఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని, అదే విధంగా బోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మేళం నుంచి, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూటీయఫ్ అన్నమయ్య జిల్లా కోశాధికారి బి. చంద్రశేఖర్ మాట్లాడుతు యూటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల జనవరి 5,6,7,8 తేదీలలో కాకినాడలో రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలను జరుపుకుంటున్నదని, ఉపాధ్యాయులు, విద్యా రంగ మేధావులు మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, అధ్యక్షులు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి అనిరుద్రయ్య, జిల్లా కౌన్సిలర్ మదన్మోహన్ రెడ్డి, సిపిఎస్ మండల కన్వీనర్ రమేష్ రెడ్డి, పీరయ్య, రెడ్డప్ప, హరి ప్రసాద్, అన్నయ్య, వల్లి పాల్గొన్నారు.

## అనాధ శవం అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**లక్కిరెడ్డిపల్లి : డిసెంబర్ 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గాండ్ల పల్లి గ్రామంలో జోకా. లక్ష్మమ్మ అనే అనాధ శవం అంత్యక్రియలకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 4000 రూపాయలు, అలాగే మానవత అధ్యక్షులు డాక్టర్ షఫి నాయక్ 2000 రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు. గాండ్లపల్లి గ్రామంలో జోకా.లక్ష్మమ్మ మంగళవారం ఉదయం మరణించింది. అయితే ఈమెకు ఎవరూ లేకపోవడంతో అంత్యక్రియలకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కుటుంబ సభ్యులు 6000 రూపాయలు గ్రామస్థులకు అందచేసి అనాధ శవానికి అంత్రక్రియలు చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షుడు డాక్టర్ షఫీ నాయక్, డైరెక్టర్ శ్రీరాములు, సభ్యులు రవి శంకర్, ఆర్.ఐ.కృష్ణ, నాగరాజ, తదితరులు పాల్గొన్నారు.

## గణిత సామర్థ్య పోటీ విజేతలకు బహుమతులు

**చిట్వేలి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

నిత్యజీవితంలో ప్రతి విషయంలోనూ గణితం అత్యంత కీలకమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఏబీఎన్ ప్రసాద్ అన్నారు. మంగళవారం తన కుమారుడు సాయి తేజ జ్ఞాపకార్థం నిర్వహించిన గణిత సామర్థ్య పోటి విజేతలకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి ప్రేమ్ కుమార్, ద్వితీయ బహుమతి సౌమ్యశ్రీ, తృతీయ బహుమతి తరుణ్ అనుదీప్, ప్రోత్సాహక బహుమతి లిఖితలు సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యస్.కాలేషా, సి.ప్రసన్నకుమార్, దుర్గరాజు, స్వామీజీ లీలావతి, పురుషోత్తమ చంద్ర, సబితారాణి, సుజాత, మహమ్మద్ రఫీ, రమణ తదితరులు పాల్గొన్నారు.



## దళితుల హక్కులను కాలరాస్తున్న అధికారులు



మదనపల్లె, డిసెంబర్ 31 ప్రభాతవార్త :
గ్రామాల్లో ఎస్సి, ఎస్టిల హక్కులను అధికారులు కాలరాస్తున్నారని మానటరింగ్ కమిటీ ఎన్నికల్లో కులసంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ అధ్యక్షతన మదనపల్లె డివిజన్ స్థాయి విలేజ్ అండ్ మానటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీసీకే, బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ రూరల్ మండలంలోని పనసమాకులపల్లె, వేంపల్లి గ్రామాల్లో దళితులకు వినాయకచవితి నిమజ్జనం సందర్భంగా తీవ్ర అవమానంతోపాటు, అన్యాయం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నరేంద్రమాదిగ మాట్లాడుతూ గ్రామాల్లో దళిత విద్యార్థులకు కూడా కులవివక్షత చూపుతున్నారన్నారు. గ్రామాల్లో దళితులు వేసుకొన్న పశువుల పేడదిబ్బలకు కూడా అధికారులు నోటీసులు జారీ చేసి వేధిస్తున్నారన్నారు. సబ్‌కలెక్టర్‌కు పలువిషయాలు వివరిస్తూ మానటరింగ్ కమిటీ సమావేశంలో చర్చించిన విషయాలపై న్యాయం చేయాలని కులసంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి దర్బార్ నాయుడు, మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, తహశీల్దార్ ఖాజబీ, సిఐలు, ఎస్ఐలు, వివిధ మండలాల తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## తంబళ్ళపల్లె నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

మదనపల్లె, డిసెంబర్ 31 ప్రభాతవార్త :



తంబళ్ళపల్లె నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేయనున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జుననాయుడు తెలిపారు. మంగళవారం ఆయన మదనపల్లెలో విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరపల్లె జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోనూ అభివృద్ది పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్రమంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ది చేస్తామన్నారు. టిడిపి సభ్యత్వ నమోదులో కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా అధికసంఖ్యలో చేయించడం జరిగిందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో జనసేన కార్యకర్త మృతి

కురబలకోట, డిసెంబర్ 31 ప్రభాతవార్త :



మండలంలో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు ఆర్టీసి బస్సును ఢీకొని జనసేన కార్యకర్త మృతి చెందాడు. ముదివేడు పోలీసుల కథనం మేరకు మదనపల్లె రెండవ ఆర్టీసి డిపోకు చెందిన గాలివీడు బస్సు కురబలకోట రైల్వే స్టేషన్ క్రాస్‌రోడ్డులో సోమవారం రాత్రి మరమ్మత్తులకు గురైంది. కండెక్టర్ ప్రయాణీకులను మరో బస్సులో ఎక్కించే ప్రయత్నాలు చేస్తున్నారు. అదే సమయంలో ఎదురుగా మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఇద్దరూ ప్రమాదవశాత్తు బస్సును ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో మదనపల్లె పట్టణం చంద్రాకాలనీ వద్ద కనకదాస్‌నగర్‌కు చెందిన శివ(27) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో మహిళ తీవ్రంగా గాయపడి మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈమె పరిస్థితి విషమంగా మారడంతో తిరుపతికి రెఫర్ చేశారు. యువకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ఇతను జనసేన కార్యకర్తగా సుపరిచితులు కావడంతో జిల్లా ఆసుపత్రి వద్దకు అధికసంఖ్యలో వచ్చారు. ముదివేడు పోలీసులుకేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎన్‌టిఆర్ పెన్షన్లతో సామాజిక భద్రత



రామసముద్రం, డిసెంబర్ 31 ప్రభాతవార్త :
ఎన్‌టిఆర్ భరోసాతో ప్రజలకు సామాజిక భద్రత అని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం మండల టిడిపి నాయకులు విజయకుమార్‌గౌడ్, మాజీ అధ్యక్షులు క్రిష్ణంరాజు, మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్‌టిఆర్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అవ్వా తాతలకు ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. అధికారులు అవినీతికి పాల్పడకుండా ప్రజాసమస్యలు పరిష్కరించాలని కోరారు. మండలంలోని ఊలపాడు గ్రామంలో సిఎం రిలీఫ్‌ఫండ్‌ను అంజమ్మ, నడింపలిల గ్రామానికి చెందిన వారికి లక్షనాలుగువేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, క్రిష్ణంరాజు, సీతారామస్వామి, చినుర్నస్వామి, శివశంకర్, సుధాకర్‌రెడ్డి,బాలాజి, గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ హబ్‌గా తంబళ్లపల్లె

తంబళ్లపల్లె డిసెంబర్ 31 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రం భవిష్యత్తులో స్కిల్ డెవలప్మెంట్ హబ్‌గా మారడం ఖాయంగా కనిపిస్తోంది. మంగళవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి నాగార్జునతో తంబళ్లపల్లెలో పర్యటించారు. స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు టిఎన్ బంగ్లాను పరిశీలించారు. తంబళ్లపల్లెలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు అయితే మహిళలకు కుట్టు శిక్షణ, కంప్యూటర్ శిక్షణ, పురుషులకు ఎలక్ట్రికల్, ఫిట్టర్, వెల్డర్, టర్నర్, పలు వృత్తి విద్యా కోర్సులకు శిక్షణ, స్థానిక ఐటిఐకి అనుసంధానంగా కోర్సులతోపాటు విశ్వకర్మ పథకం లోని పూర్తి విద్యా కోర్సులకు శిక్షణ ఇచ్చి భవిష్యత్తులో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు లక్ష్యమని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి నాగార్జున విలేకరులకు తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట తాసిల్దార్ హరిప్రసాద్, ఆర్ ఐ ముద్దుకృష్ణ, సర్వేయర్ గణేష్, స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది ఆరీఫ్, చౌడయ్య రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశాన వాటికపై ఫిర్యాదు

తంబళ్లపల్లె డిసెంబర్ 31 ప్రభాతవార్త ః
తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ బురుజు వద్ద స్మశాన వాటికకు ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని టిడిపి నాయకులు పూల వెంకటరమణ, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, రెడ్డప్ప, శ్రీనివాసులు నాయుడు,తదితరులు మంగళవారం సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్‌కు ఫిర్యాదు చేశారు. స్మశాన వాటిక స్థలం ఏర్పాటు పై గల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ హరిప్రసాద్ ను అక్కడికక్కడే ఆదేశించారు. సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, తాసిల్దార్ హరిప్రసాద్ లు స్పందించిన తీరు పై టిడిపి నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## నూతన సంవత్సరానికి ముందే పెన్షన్‌ల పంపిణీ

గుర్రంకొండ, డిశెంబర్ 31, ప్రభాతవార్త



నూతన సంత్సరము రాక ముందే సచివాలయ అధికారులు మంగళవారం ఉదయాన్నే పెన్షన్‌లను పంపిణీ చేయడం జరిగింది. గ్రామాలలో టిడిపి నాయకుల అధ్వర్యంలో అధికారులు పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాలలో ఒక్కరోజు ముందే పెన్షన్‌ను పంపిణీ చేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. గుర్రంకొండలో బలిజగడ్డ, కొత్తపేట, నబీకాలనీలలో తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు నాయిని జగదీష్‌కుమార్ చేతులమీదుగా పెన్షన్‌లు ఇచ్చి ప్రారంభించారు.

## డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

పీలేరు డిసెంబర్ 31 ప్రభాతవార్త ః



యుటిఎఫ్ 2025 డైరీ, క్యాలెండర్, స్టిక్కర్లను ఆవిష్కరించారు. మంగళవారం పీలేరు మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓలు లోకేశ్వర్ రెడ్డి, పద్మావత్యమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటిఎఫ్ నిరంతరం ప్రాతినిధ్యాలు, పోరాటాలు, ఐక్య ఉద్యమాలు చేస్తూ ఉద్యమాల రథసారధిగా కొనసాగుతోందని, మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా సహాధ్యక్షులు శివారెడ్డి, జిల్లా కార్యదర్శి అక్రమ్ బాష, మండల ప్రధాన కార్యదర్శులు సుధాకర్, వేణుగోపాల్, యూటీఎఫ్ నాయకులు ఆదినారాయణ, సుబ్బారెడ్డి, శెట్టి సుబ్రహ్మణ్యం, మస్తాన్, కృష్ణమూర్తి, విశ్వనాథ్ రెడ్డి, రహంతుల్లా, మునిరత్నం, భాస్కర, సుధాకర, విజయ్ కుమార్, విజయ్ గౌరి, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## రాచమల్లు అజ్ఞానానికి నిదర్శనం

ప్రొద్దుటూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను విమర్శించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ జిలానీబాష తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపిడీవోపై దాడి జరిగిన నేపథ్యంలో పరామర్శించేందుకు వచ్చారని, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారని, ఆ సమయంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే పరూష పదజాలంతో విమర్శించడం సరి కాదన్నారు. గతంలో ఆయన ఒక మద్యం అధికారి విధులకు ఆటంకం కలిగించిన నేపథ్యంలో, ఇసుక అక్రమ రవాణాదారులతో మహిళా ఎస్పైపై దాడి చేసిన సమయంలో పవన్ కళ్యాణ్ లాంటి డిప్యూటీ సీఎం వుండి వుంటే తెలిసేదన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు జనసేన ఇంచార్జ్ సుంకర మురళీ, మండల నాయకులు మంచి శివ కుమార్ పాల్గొన్నారు.

## పింఛన్ల మంజూరులో మభ్యపెట్టే ప్రయత్నం వరదకు తగదు

ప్రొద్దుటూరు డిసెంబర్ 31 ప్రభాతవార్త



నియోజకవర్గంలో కొత్త పింఛన్ల మంజూరులో తప్పుడు సమాచారంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డికి తగదని మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్‌లు పాతకోట బంగారు మునిరెడ్డి సిఎస్ ఖాజా మొహిద్దిన్‌లు విమర్శించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం చైర్పర్సన్ ఛాంబర్‌లో ముందుగా చైర్ పర్సన్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పింఛన్ల మంగళవారం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నేరుగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డితో పింఛన్లు పంపిణీ చేయించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కొత్త పింఛన్లు మంజూరు చేశామని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ప్రకటరులతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం వరదకు తగదని వారు సూచించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాతకోట ముని వంశీధర్ రెడ్డి వైసిపి నాయకులు ద్వార్కల గురునాథరెడ్డి గుర్రం రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో బలోపేతం చేసేందుకు బిజెపి అడుగులు

ప్రొద్దుటూరు డిసెంబర్ 31 ప్రభాతవార్త



నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే దిశగా పట్టణ మరియు మండలాల వారీగా కమిటీలను నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్విడిసి ఆవరణలో జరిగిన క్రియాశీలక సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ భిన్నత్వంలో ఏకత్వంగా అందరిని కలుపుకొని ముందుకెళ్తుందని అందుకే ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో కులమత వేదం లేకుండా నిష్పక్ష పాత వైఖరితో పార్టీకి చేసిన సేవలను గుర్తించి కమిటీలను నియమించామన్నారు. పొద్దుటూరు పట్టణం 1 వ అధ్యక్షులుగా వంకదార నరేంద్ర రావు రెండవ అధ్యక్షునిగా పాలెం కిరణ్ కుమార్ లు ఎన్నికైనట్లు తెలిపారు. ప్రొద్దుటూరు రూరల్ మండల అధ్యక్షులుగా సుధీర్ రాజుపాలెం మండలం అధ్యక్షులుగా ముళ్ళ అస్మత్ లు ఎన్నికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రియాశీలక సభ్యత్వాల ప్రముఖ్ శ్రీనాథ్ రెడ్డి సభ్యత్వాల ఆర్వో కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి అరకట వేముల హరినారాయణ అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ బిజెపి పట్టణ నాయకులు గురు ప్రసాద్ రవిశంకర్ రామసుబ్బయ్య కొండయ్య సుధాకర్ రెడ్డి విక్రాంత్ పృధ్వి నారాయణలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి

తంబళ్లపల్లె డిసెంబర్ 31 ప్రభాతవార్త ః
తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నిరంతరం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోటకొండ పంచాయతీలో స్థానిక వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామంలో టిడిపి నాయకుల చే ఘన స్వాగతం లభించింది. కూటమి పాలనలో 4వేల పెన్షన్, మూడు సిలిండర్ల ఉచిత గ్యాస్, సిసి రోడ్లు, తారురోడ్లు నిర్మాణాలు, గోకుల నిర్మాణాలు, అన్న క్యాంటీన్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇలా అభివృద్ధి పనులు తో ప్రజలు స్వాగతిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మాట నిలుపుకుంటామని ధీమాగా చెప్పారు. ఆయన వెంట సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఏటీఎం గంగాధర్, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, బిసి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసీధర్ నాయుడు, బేరి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి రాజేష్, బీసీ నాయకుడు గురుమూర్తి, రాసూరి రెడ్డప్ప, చెరువు సంఘం అధ్యక్షుడు చిన్న రెడ్డప్ప, లక్ష్మయ్య, పార్లమెంట్ బిసి సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్, రెడ్డి కోట ఆదిరెడ్డి, జయరామిరెడ్డి, సంఘమిత్ర సోమశేఖర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పట్ల ప్రజలకు అవగాహన అవసరం

పీలేరు డిసెంబర్ 31 ప్రభాతవార్త ః



రహదారి, శాంతి భద్రతల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో పీలేరు అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపో మేనేజర్ బండ్ల కుమార్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 2024 మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. అలాగే 2025లో పీలేరు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీలేరు అభివృద్ధి సమితి కన్వీనర్లు డాక్టర్ వంగిమళ్ళ రామచంద్ర, డాక్టర్ జానం గంగిరెడ్డి, సీనియర్ పాత్రికేయులు పఠాన్ జాకీర్ హుసేన్, మల్లెల జాకీర్ హుస్సేన్, మానవత సంస్థ సభ్యుడు పోస్టల్ రమణ, ఆర్టీసీ బుక్‌స్టాల్ పసుపులేటి రమణ, ఆటో యూనియన్ నాయకులు సయ్యద్ చాంద్ బాష, మహబూబ్ బాష, కలకడ బాబు, కిషోర్ కుమార్ రాజు, సాదిక్, శివయ్య, అల్తాఫ్, ఆర్టీసీ సిబ్బంది, స్థానిక ప్రయాణికులు, వివిధ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కారుతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం

పీలేరు డిసెంబర్ 31 ప్రభాతవార్త ః



కారుతో సహా ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు పీలేరు అటవీ శాఖ నిఘా విభాగం డిఎఫ్ఓ ఎం. గురుప్రభాకర్ తెలిపారు. మంగళవారం డీఎఫ్ఓ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తమకు అందిన రహస్య సమాచారం మేరకు పీలేరుచిత్తూరు మార్గంలోని ఎంజెఆర్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో 30న వాహనాల తనిఖీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా పీలేరు వైపు నుంచి వచ్చిన ఓ కారును డ్రైవర్ కొంత దూరంలో ఆపి ఫరారీ అయ్యాడన్నారు. క్షైలో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 62 కేజీల బరువు గల ఆరు ఎర్రచందనం దుంగలున్నట్లు గుర్తించామన్నారు. కారుతో సహా, ఎర్రచందనం దుంగల విలువ రూ. 6 లక్షలు ఉంటుందని అంచనా వేశామన్నారు. ఈ దాడుల్లో తనతో పాటు ఎఫ్ఆర్ఓ ఎస్ చంద్రశేఖర్, ఎఫ్ఎస్ఓ కె.ప్రతాప్, ఎఫ్.బి.ఓ, ఎఫ్ఎస్.పి పాల్గొన్నారు.

## పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

వాల్మీకిపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:



రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్థానిక తహశీల్దార్ పామిలేటి అన్నారు. మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పామిలేటి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండిరగ్‌లో ఉన్న భూ సమస్యలు, రైతుల సమస్యలను తెలుసుకొని, వారి వద్ద నుంచి అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అలాగే ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటి వెంకట్, ఆర్ఐ సుగుణ, సర్వేయర్ పూర్ణచంద్ర, ఈఓ రవీంద్ర, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయం

జమ్మలమడుగు డిసెంబర్ 31 ప్రభాతవార్త:



మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరు సమన్వయంగా పనిచేయాలని ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు జమ్మలమడుగు మున్సిపాలిటీ సమావేశ భవనంలో చైర్పర్సన్ వేల్పుల శివమ్మ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన 2 నిమిషాలు మోనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది మాట్లాడుతూ జమ్మలమడుగు గ్రామపంచాయతీ నుంచి నగర పంచాయతీ మార్పినప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. కానీ ప్రస్తుతం పెరిగిన జనాభా వల్ల మున్సిపాలిటీలో చేసే అభివృద్ధి కార్యక్రమాలతో ఖర్చులు పెరిగాయని దానికి అనుగుణంగా ఆదాయం పెంచే విధంగా కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సకాలంలో బిల్లులు వసూలు చేయాలన్నారు. అనంతరం కౌన్సిలర్లు తమ వార్డుల లోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షుడిగా వడ్ల దేవేందర్ ఎన్నిక

మైదుకూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



మైదుకూరు భారతీయ జనతా పార్టీ నూతన పట్టణ అధ్యక్షులుగా వడ్ల దేవేంద్రను నియమించినట్లు భాజపా జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనాధరెడ్డి ప్రకటించారు. మైదుకూరు పట్టణంలోని వనిపెంట రోడ్డు బిజెపి కార్యాలయంలో మండలంలోని క్రియాశీలక సభ్యులు,మరియు బూతు కమిటీ అధ్యక్షులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీనాధ రెడ్డి, రిటర్నింగ్ అధికారి లక్ష్మిదేవి, అసెంబ్లీ కన్వీనర్మా చనూరు. సుబ్బారాయుడు, మాజీ మండల అధ్యక్షులు ఆర్.రామక్రిష్ణ,మాచనూరు సుధాకర్, బండి శీను, తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో మాచనూరు. సుబ్బారాయుడు మాట్లాడుతూ యువకుడు బిజెపి పార్టీ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటున్న దేవేంద్ర ను పట్టణ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది ఆయన సారథ్యములో మైదుకూరు పట్టణములో బీజేపీ కార్యక్రమాలు విస్తృతం చేసి పార్టీని బలోపేతం చేయాలని అశాభావము వ్యక్తము చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సభ్యులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో96.79 శాతం పెన్షన్లు పంపిణీ

రామాపురం; డిసెంబర్ 31, ప్రభాతవార్త
మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 96. 79శాతం జరిగినట్లు ఎంపీడీవో జాషువా తెలిపారు మండలంలోని 13 పంచాయతీలలో సచివాలయ సిబ్బంది పాల్గొని ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు దివ్యాంగులకు వితంతువులకు పెన్షన్లు అందజేశారు కుమ్మరపల్లి99.9 చిట్లూరు 98.48 నీలకంతరావుపేట 98 .1 కల్పనాయిల్ చెరువు 98 గువ్వల చెరువు 97.91 బండపల్లి97.59 సరస్వతి పల్లి 97. 45 నల్లగుట్టపల్లి97.1 హసనాపురం 96.79. గోపగుడిపల్లి 96.05. సుద్దమల్ల 95.35 రాచపల్లి 94.54. సూర్యనారాయణపురం 93.24 శాతం కొత్త సంవత్సరం ముందు రోజునే ప్రభుత్వం పెన్షన్ అందజేయడంపై దివ్యాంగులు వితంతువులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నీలకంఠరావుపేట వాసి కువైట్ లో మృతి

రామాపురం ; డిసెంబర్ 31, ప్రభాతవార్త
మండలంలోని నీలకంఠరావుపేటకు చెందిన సయ్యద్ జియావుద్దీన్ కువైట్ లో గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపారు జియావుద్దీన్ జీవనోపాధికై కువైట్‌కి వెళ్ళాడు. అక్కడ ఇంట్లో పని చేస్తూ ఉండేవాడు. సోమవారం రాత్రి నీరసంగా ఉందని తన తోటి సహచరులతో తెలియజేయడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లే లోపు మృతి చెందినట్లు బంధువులకు సమాచారం తెలియపరిచారు. మృతునికి భార్య ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. జయవుద్దీన్ మరణవార్తతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## విద్యుత్ రంగమును ప్రైవేటీకరణ చేయవద్దు



యర్రగుంట్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త
చండీగఢ్ విద్యుత్ సంస్థను అలాగే ఉత్తరప్రదేశ్‌లోని పూర్వాంచల్, దక్షిణాంచల్ ప్రాంతాల విద్యుత్ పంపిణి సంస్థలను ప్రవేటీకరించడానికి జరుగుతున్న ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని ఆయా రాష్టాల్లో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా విద్యుత్ సంఘాల దేశ వ్యాపిత నిరసన పిలుపులో భాగముగా ఆర్టీపీపీ పవర్‌హౌస్ గేటు ఎదుట ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యములో ఉద్యోగులు కార్మికులు ప్లేకార్డ్స్‌తో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ నిరసనలో ఆర్టీపీపీ స్ట్రగుల్ కమిటీ నాయకులు పి.వెంకటస్వామి, జెఆర్ మోహన్ సి.ఓ హరిఓబుళరెడ్డి యస్.జి.శేఖర్ ఏ.హమీద్, పి చిన్నారెడ్డి, పి.గిరిబాబు వి గంగయ్య డి. పుల్లారెడ్డి, నాగేంద్ర, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు దిగుబడిని పెంపొందించవచ్చు

గాలివీడు, డిసెంబర్ 31(ప్రభాతవార్త):



సస్యరక్షణ ద్వారా వివిధ రకాల పంటలు దిగుబడిని పెంపొందించవచ్చునని మండల వ్యవసాయాధికారిణి గౌతమి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గరుగుపల్లి పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ స్థానిక రైతు సేవా కేంద్రాల వద్ద రైతుల పొలాలకు క్షేత్ర సందర్శనతో పాటు రైతుల పొలాల సంరక్షణకు జాగత్త్రలను తీసుకోవాలని రైతులకు తెలిపారు. మండలంలో పంటలు వేసిన రైతులు ఈ క్రాఫ్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మణి, అగ్రికల్చర్ అసిస్టెంట్ పామిదబాను, వ్యవసాయ సహాయకులు బేబి ప్రియాంక, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



రాయచోటి డిసెంబర్ 31 ప్రభాతవార్త
శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా డాక్టర్ జె. బి. వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్, కంప్యూటర్ వాడుక సమయాన్ని తగ్గించి పౌష్టికాహారంతో 50 శాతం వరకు దృష్టిలోపాలను నివారించవచ్చని తెలియజేశారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జీవన యానంలో ఇంద్రియాలన్నింటిలో కళ్ళు ప్రధానమైనవని, కావున కంటికి ఎటువంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు వహించాలని వివరించారు. 170 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ఏ.కరుణాకర్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా సాయం శ్రీధర్

రైల్వేకోడూరు అర్బన్,డిసెంబర్ 31 ప్రభాత వార్త.



తిరుపతి ప్రధాన రహదారి మైసూర్ వారి పల్లి పంచాయతీలో ఉన్న జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం చెంగల్ రాజు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో రైల్వే కోడూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా సాయం శ్రీధర్‌ను ఏకగ్రీవముగా పార్టీ కార్యకర్తలు ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా సాయం శ్రీధర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు చెంగల్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, దరిశ వెంకట్ రెడ్డి,హార్టికల్చర్ మాజీ జిల్లా అధ్యక్షుడు తోట శ్రీనివాసులు, వాకచర్ల సుబ్బారావు, సుగవాసి మల్లికార్జున, సతీష్ కుమార్ రాజు, విజయ్ కుమార్, అందరివాడు సుబ్బారావు, ఉపేంద్ర రాజు, రత్నమ్మ, ఉమామహేశ్వరి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీ

రాయచోటి, డిసెంబరు 31 ప్రభాతవార్త



జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా సోమవారం రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎం గోదామును రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్‌లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుల్లారెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహకుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యార్థి కాలికి గాయం

మైదుకూరు,డిసెంబర్ 31, ప్రభాతవార్త:
కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ కడప రోడ్డు భారత్ పెట్రోల్ బంక్ దగ్గర ప్రమాదవశాత్తు పోతురాజు క్రిష్ణయ్య కుమారుడు గురువర్ధన్ (14) ప్రవేట్ స్కూల్‌లో 9వ తరగతి, చదివే విద్యార్థి స్కూల్ నుండి సైకిల్‌లో సరస్వతి పేటకు వెళుతుండగా ఆర్టీసీ బస్సు తగిలి ప్రమాదం జరిగినట్టు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో కాలుకు గాయం కావడంతో స్థానికుల సమాచారంతో 108లో కడప రిమ్స్‌లో చేర్చడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సింది.

## నూతన క్యాలెండర్ ప్రారంభం

మదనపల్లె, డిసెంబర్ 31 ప్రభాతవార్త :



రూరల్ మండలం కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిచే మంగళవారం గ్రామ సచివాలయం వద్ద నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2025సంవత్సరంలో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. అదే విధంగా గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుద్ధ్యం, నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకొంటానన్నారు. గ్రామంలో మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ప్రజా అవసరాల మేరకు కురవంకలో సిసిరోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ షబానా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఇజితిమా వేడుకలలో పాల్గొనేందుకు మంత్రికి ఆహ్వానం



**చిన్నమండెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జనవరి 5, 6వ తేదీలలో ఐకే స్కూల్ వెనకాల చిత్తూరు రాజంపేట బైపాస్ రోడ్డు నందు జరిగే ఇజితిమా వేడుకలకు హాజరు కావాలని ఇ జితిమా వేడుకల నిర్వాహకులు మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఆహ్వాన ఎ త్రికా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇజితిమా వేడుకలలో పాల్గొనేందుకు తప్పక వస్తానని మంత్రివారికి తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల పరికరాలు పంపిణీ



**రైల్వేకోడూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త**
పట్టణంలోని హెచ్ఎంఎం హైస్కూల్ ఆవరణములో మంగళవారం కోడూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు సహాయ ఉపక్రమములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలింకో కంపెనీ హైదరాబాద్ యంత్రాంగం సమన్వయంతో 335 మంది భిన్న ప్రతిభావంతులకు, 66 మంది విభిన్న ప్రతిభావంతులకు సహాయ ఉపక్రమములను 55 లక్షలు వ్యయముతో పంపిణీ చేయడం శుభ పరిమాణం అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్, బి రవి ప్రకాష్‌రెడ్డి ఓయో వృద్ధుల సంక్షేమ శాఖ, ప్రతిభావంతుల శాఖ విజయవాడ, కృష్ణ కిషోర్, సహాయ సంచాలకులు, రెవెన్యూఅధికారి మహబూబ్‌చాంద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఇర్ఫాన్



**ప్రొద్దుటూరు డిసెంబర్ 31 ప్రభాతవార్త**
ప్రొద్దుటూరుకు చెందిన యువ క్రికెటర్ సికిలిగిరి సాద్ ఇర్ఫాన్ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి క్రికెట్ అండర్ 14 కేటగిరీలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి ఏపీ రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించి జాతీయస్థాయి క్రికెట్ పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక అయ్యారు. గత నెల నవంబర్ 28 29 30 తేదీలలో అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలలో ఓపెనింగ్ బ్యాట్స్మెన్‌గా బరిలోకి దిగిన సాద్ ఇర్ఫాన్ పోటీలలో తన అద్భుతమైన ఆట తీరుతో కడప జిల్లా జట్టు విజయాల్లో ప్రధాన పాత్ర పోషించాడు. జనవరి నెలలో ముంబై లేదా పాట్నాలలో జరిగే జాతీయస్థాయి క్రికెట్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు సాద్ ఇర్ఫాన్ పాల్గొనుచున్నారని నిర్వాహకులు తెలిపారు.

## వృద్దుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**మదనపల్లె, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**
వృద్దుల సంక్షేమమే ప్రభుత్వం ద్యేయమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం నియోజకవర్గంలోని మున్సిపాలిటితో పాటు రూరల్ మండలం, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల్లో ఎమ్మెల్యే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్దులు, వికలాంగుల సంక్షేమం కోసం గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ.4వేలు పెన్షన్ ఇస్తున్నారన్నారు. దేశంలోనే అత్యధికంగా పెన్షన్‌లు ఇసున్న ప్రభుత్వం టిడిపినే అన్నారు. వృద్ద్యాప్యంలో ఈ పెన్షన్ నగదు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తెల్లవారిజామున 5గంటలకే పెన్షన్‌దారుల ఇళ్ళకు వెళ్ళి పెన్షన్‌లు ఇచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వానిదే అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. పట్టణంలోని 14వ వార్డులో ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు నాగూర్‌వల్లి శాలువ కప్పి పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధికారులతోపాటు సచివాలయ ఉద్యోగులు వివిధశాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## గ్రావెల్ రోడ్డు ప్రారంభించమని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఆది



**జమ్మలమడుగు డిసెంబర్ 31 ప్రభాతవార్త**
జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మంగళవారం శుద్ధపల్లి గ్రామంలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ చిన్న కందుకూరు రోడ్డు నుంచి కేసి కెనాల్ వరకు ఒకటిన్నర కిలోమీటర్ 75 లక్షలు అలాగే అలాగే నుండి శుద్ధ పల్లె రోడ్డు వరకు కోటి 30 లక్షల వరకు ప్రపోజల్ పంపడం జరిగింది తక్షణమే శుద్ధపల్లెటు బోధన వరకు నాలుగు కిలోమీటర్ల మేరకు గ్రావెల్ రోడ్డు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ భాస్కర్‌రెడ్డి, తిమ్మారెడ్డి భయపురెడ్డి, మహబూబ్ బాషా, మనోహర్ రెడ్డి, అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కడప, డిసెంబర్ 31 : ప్రభాతవార్త**
"కోటి ఆశలతో కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న జిల్లా ప్రజలకు.. జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి లతోపాటు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా ఇంచార్జి ఎస్.పి. విద్యా సాగర్, జేసి అదితిసింగ్, జిల్లా ప్రజాప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సౌభాగ్యాలు అందాలని, ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంతృప్త స్థాయిలో సంక్షేమ పథకాల ఫలాలు అందేలా.. అధికారులు, ప్రజాప్రతినిధులు.. అభివృద్ధి కాంక్షతో, లక్ష్య నిర్దేశంతో, అందరి భాగస్వామ్యంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.

## రాష్ట్రానికి గేమ్ చేంజేర్ జలహారతి

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు



**రాజంపేట అర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రక్రియ పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలంమవుతుందని ప్రధానంగా రాయలసీమకు గంగమ్మ తల్లి గేమ్ చేంజర్‌గా మారుతుందని జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు అన్నారు. అందుకే ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టుకు గంగమ్మ తల్లికి జల హారతి పేరు ప్రకటించారని తెలిపారు. నందలూరు మండలం పాటూరు గ్రామపంచాయతీలో మంగళవారం పర్యటించిన జగన్ మోహన్ రాజు ఎర్ర చెరువు వద్ద ఇరిగేషన్ అధికారులతో కలిసి జలహారతి ఇచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండుకుండ లాంటి చెరువును చూసి వర్షం వ్యక్తం చేశారు. ప్రతి చెరువులోకి నీరు చేరి ఆయకట్టు రైతులు సుభిక్షంగా ఉండడం శుభపరిణామం అన్నారు., చెరువుల రక్షణ కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ భవిష్యత్తులో ప్రతి చెరువుకు పూర్తిస్థాయిలో నీరందేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ మురళీకృష్ణ, జెఈ మధుసూదన్, మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, పాటూరు గ్రామ అధ్యక్షులు ముమ్మిడిశెట్టి రమేష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి శివ, నందలూరు సర్పంచ్ మాడపోతుల రాము, నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు గంధం గంగాధర్, నందలూరు నీటి సంఘం అధ్యక్షులు బూసెట్టి వెంకటసుబ్బయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు ఆలోచనా విధానంలో మార్పు రావాలి



**కడప, డిసెంబర్ 31: ప్రభాతవార్త**
వ్యవసాయంలో నవ శకానికి నాంది పలకాలంటే.. రైతు ఆలోచనా విధానంలో మార్పు రావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన 2025, 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఫైనాన్స్ స్కేల్ ఫిక్సేషన్, ప్రతిపాదనలపై.. డిస్ట్రిక్ట్ లెవెల్ టెక్నికల్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో.. వ్యవసాయ సుస్థిర అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులు, రైతులు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డిస్ట్రిక్ట్ లెవెల్ టెక్నికల్ కమిటీ సమావేశంలో.. సమీక్షించిన అంశాలను, ప్రతిపాదనలను స్టేట్ లెవెల్ కమిటీకి నివేదించడం జరుగుతుందన్నారు. వ్యవసాయాన్ని కూడా ఒక ఇండస్ట్రీగా గుర్తించి.. రైతుల సృజనాత్మకతకు, వారు వాడే పనిముట్లు, మోటార్లు తదితర వాటి నిర్వహణ ఖర్చులతో కలిపి కూడా రుణాలు అందించేలా రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకురావడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వ్యవసాయంలో సుస్థిర అభివృద్ధిని సాధించేందుకు రైతులు అధునాతన పద్ధతులను, శాస్త్రీయ మెళుకువలను పాటించాలన్నారు. పంటల మార్పిడి విధానాన్ని అవలంభించాలని, ఉద్యాన పంటల సాగును అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం డిసిసిబి వారు ప్రచురించిన 2025 సంవత్సర క్యాలెండర్లు, డైరీలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం జనార్దనం, నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, కెడిసిసి సీఈఓ రాజమ్మ, డిఆర్డీఏ పిడీ ఆనంద్ నాయక్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారదమ్మ, వసాయ అనుబంధశాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అధికారులు, బ్యాంకు అధికారులు అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గాలివీడు ఎంపిడిఓపై దాడి జరిగిన సంఘటన హేయనీయమైనది



**కడప డిసెంబర్ 31 ప్రభాతవార్త**
గాలివీడు ఎంపిడిఓపై దాడి జరిగిన సంఘటన హేయనీయమైనదని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటాని రాష్ట్ర రవాణా యువజన క్రీడా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును పరామర్శించి దాడి జరిగిన సంఘటన హేయనీయమైనదని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటాని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకొని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో ఎక్కడ జరగకుండా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సంఘటనలు ఎక్కడ జరిగిన సహించేది లేదని హెచ్చరించారు. తొలుత దాడిలో గాయపడిన గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును ఎలాంటి ఆందోళనకు గురికాకూడదని మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం రిమ్స్ ఆస్పత్రి వైద్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్, జడ్పీ సీఈవో ఓబులమ్మ, వైద్యులు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## భూ అక్రమాలను నివారించేందుకే రెవెన్యూ సదస్సులు





**సంబేపల్లి డిసెంబర్31 ప్రభాతవార్త**
గత పాలనలో జరిగిన భూ అక్రమాలను నివారించేందుకే ప్రజల భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 35 రోజుల్లో వినుతులకు పరిష్కారాలు చూపుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు మంగళవారం సంబేపల్లి మండలం నారాయణరెడ్డి పల్లె గ్రామంలో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులో మండల నాయకులు అధికారులతోకలిసి మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు ప్రజల నుండి వినతల స్వీకరించారు కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని నోడల్ ఆఫీసర్ డమా పీడీ వెంకటరత్నం చదివి వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో నూటికి 90 శాతం పైగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యలపరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ మనసులో నిర్వహించడం జరుగుతుందన్నారు ఇది రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వమని రైతుల మేడకు ఉరితాడు బిగించే ల్యాండ్ టైటిలింగ్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే రద్దు చేయడం జరిగిందన్నారు ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేదల భూములు ఆక్రమించుకున్న గుండాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారుఈ రెవెన్యూ సదస్సులో ప్రజలు ఇచ్చిన అర్జీలలో సత్వర పరిష్కారానికి వీలైన వి వెంటనే పరిష్కరిస్తామన్నారు తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 35 రోజుల్లో తప్పక పరిష్కరిస్తామని తెలియజేశారు గడిచిన 5 ఏళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలు అధికమయ్యాయి అన్నారు కొందరు దౌర్జన్యాలతో తమ భూములు ఆక్రమించుకుంటున్నారు అంటూ బాధితులు తమ ప్రభుత్వానికి వివిధ కార్యక్రమాల ద్వారా వినతి పత్రాలు అందజేశారన్నారు భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు శ్రీకారం చుట్టిందన్నారు ఈ సదస్సులో గ్రామీణ ప్రజలకు రైతులకు గొప్ప సదవకాశమని ఈ సదస్సులను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని కోరారు జిల్లాలోనే రెవెన్యూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసే భూ సమస్య పరిష్కారానికి సిద్ధ శుద్ధితో పనిచేయాలన్నారు అధికారుల రెవెన్యూ సదస్సుల వచ్చిన ప్రతి అర్జీని క్షుణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు ఇందులో ఒక అర్జీని కూడా మిస్ చేయకూడదని ఆయన అధికారులకు సూచించారు. ఎర్రగుంట్ల కస్తూరిబా గాంధీ పాఠశాల నందు నూతనంగా నిర్మించిన సిసి రోడ్ను మంగళవారం రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నాయకులతో అధికారులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువ నిర్మించి గ్రామాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ కలవులు వీధిలైట్లు ఏర్పాటుచేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తాసిల్దార్ వెంకటేష్ మంత్రి జడ్పిటిసి మాజీ జడ్పిటిసి మల్లు నర్సారెడ్డి మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు, మండల నాయకులు రవీంద్రారెడ్డి సహదేవ రెడ్డి నూరేకరాల రంగారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి శివప్రసాద్ రెడ్డి అఖండ నాయక్ నారా ప్రభాకర్ నాయుడు వేణుగోపాల్ నాయుడు కొండ భాస్కర్ రెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**వేంపల్లి, డిసెంబరు 31, ప్రభాతవార్త :**
స్థానిక మెయిన్ బజార్‌లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం స్వామిని దర్శించుకుని సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ లు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు హరిప్రవీణ్ ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు స్వామి వారికి వివిధ రూపాల అలంకరణలతో అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, తదితర పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో విశ్వనాథరెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అక్రమ కట్టడాలు తొలగించిన మునిసిపల్ సిబ్బంది

**బద్వేల్ అర్బన్, డిసెంబర్ 31 ,ప్రభాతవార్త**
పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో గల పలు అక్రమ కట్టడాలను మంగళవారం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తొలగించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ రోడ్డు మీదకు అక్రమ నిర్మాణాలు చేపట్టడం ద్వారా ట్రాఫిక్ కి అంతరాయం కలిగి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అక్రమ నిర్మాణాలు తక్షణమే స్వచ్ఛంధంగా తొలగించాలని ఇదివరకే చాలా చాలా సార్లు తెలియజేయడం జరిగిందన్నారు. రోడ్డుకు అడ్డంగా నిర్మాణాలు చేపట్టి డ్రైనేజ్‌లను ఆక్రమించడం, ముందుకు రేకులు వేసుకోవడం వంటివి చేపట్టరాదన్నారు. అలా చేపడితే చర్యలు తీసుకోవడం జరుగుతుంది . కావున అక్రమ నిర్మాణాలు తక్షణమే స్వచ్ఛంధంగా తొలగించండి. లేనియెడల పురపాలక సిబ్బంది తొలగించడం జరుగుతుందని వారు సూచించారు.



## 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

















